అంగరంగ వైభవంగా పైడితల్లి అమ్మవారి పందిరి రాట మహోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : కోరిన కోర్కెలు తీర్చే కలపవల్లి ఉత్తరాంధ్ర ఆరాధ్యదైవం శ్రీ పైడితల్లి అమ్మవారు జాతర మహోత్సవాలు బుధవారం పందిరి రాట మహోత్సవంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక మూడు లాంతర్ల వద్దనున్న చదరగుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయం 8 గంటలకు సుమారు వంద మంది భక్తులు పైడితల్లి అమ్మవారి మండల దీక్షలను చేపట్టారు. ఆలయ కార్య నిర్వహణ అధికారిని కేఎల్ సుధారాణి మండల దీక్షలు చేపట్టిన భక్తులకు దీక్ష వస్త్రాలను, మాలలను అందజేశారు . అనంతరం 9:30 గంటలకు చంద్రగిరి ఆవరణలో వేద పండితుల వేదమంత్రాల నడుమ అమ్మవారి పందిరి రాట ను వేసి ఉత్సవాలు ప్రారంభించారు. నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక రైల్వే స్టేషన్ వద్దనున్న వనం గుడి పందిరిలాట ఉత్సవాన్ని కనుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సుధారాణి మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం ప్రజాప్రతినిధులు భక్తులు పెద్దలు అందరి సహాయ సహకారాలతో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. అమ్మవారి పందిరి రాట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోగలిగామని తెలిపారు. మరి కొద్ది రోజుల్లో సిరిమాను ఎక్కడ వెలిసింది అన్నదానిపై వివరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు,వార్డ్ కార్పొరేటర్లు, దేవస్థానం సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష, పేదలకు మేలు

సోమలింగాపురంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వెంకటరమణ రాజు

విశాలాంధ్ర-మెరకముడిదాం: రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదల కు ఎంతో ఉపయోగ పడుతుందని మాజీ డీసీఎంఎస్ చైర్మన్ సిరువూరు వెంకటరమణ రాజు (పెదబాబు) అన్నారు. ఈ సందర్భంగా సిరువూరు వెంకట రమణ రాజు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు జరగని పథకాలు మన రాష్ట్ర%శీ% లో అమలు అవుతున్నాయని అన్నారు. పేదలుకు సేవ చేయటమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉద్దేశ్యం అని ఆయన అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంనకు సుమారు 650 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 300 మంది రోగులుకు వైద్యాధికారులు అనిల్ కుమార్ రెడ్డి, అజిత్ బాబు , కె. విజయలక్ష్మి డెంటల్ డాక్టర్ సిరువూరు రవి రాజు జనరల్ డాక్టర్ వినోద్ వైద్య సేవలు అందించారు. అనంతరం రోగులుకు అవసరం అయిన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. వైద్య శిభిరంలో నయం కాని రోగులును జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో పల్లె కృష్ణమూర్తి నాయుడు, స్థానిక సర్పంచ్ ఆబోతుల అప్పారావు, మండల వైసీపీ నాయకులు ఎస్ కృష్ణమూర్తి రాజు, ఎంపీటీసీ సీతారామరాజు ఎంపిడిఓ బి రత్నం, తాశీల్దార్ విజయభాస్కర్ అగ్రికల్చర్ ఆఫీసర్ ఏవో శ్రావణ్ తేజ. పి ఆర్ ఏఇ హరికృష్ణన, ఉపాధామి ఏవో పెద్ద అప్పలనాయుడు వైయస్సార్ క్రాంతి పదం ఏపీఎం ఉమహేశ్వరరావు కార్యదర్శి బి . రామునాయుడు ,వై సీ పీ నాయకులు వేణుగోపాల రావు, కోట్ల వెంకటరావు, టి హరిబాబు, కె.రాము సిబ్బంది, సర్పంచ్లు, ఎంపిటి సి లు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష..ప్రజలకు శ్రీరామరక్ష

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: జగనన్న ఆరోగ్య సురక్ష . ప్రజలకు శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోట మండలం, సంతగైరమ్మపేట గ్రామ సచివాలయం పరిధిలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ ప్రతి ఇంటికి వైద్య సిబ్బంది వెళ్లి వైద్య పరీక్షలు జరిపి, అవసరమైన వారికి మెరుగైన చికిత్సలు అందించే బృహత్తర కార్యక్రమం దేశంలోనే ప్రప్రథమంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగనన్న అమలు చేస్తున్నారని స్పష్టం చేశారు. ఐదంచెలుగా ఈ కార్యక్రమం అమలు జరుగుతుందని, ప్రతి పేదవాడికి ఇంటి వద్దనే వైద్యం అందుతుందన్నారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్షక్యాంపుకు హాజరైన ప్రతి ఒక్కర్నీ ఎమ్మెల్యే ఆత్మీయంగా పలకరించారు. అందుబాటులో ఉన్న బిపి, షుగర్, మలేరియా డెంగ్యూ ఇలా పలు రకాల రక్త పరీక్షలు చేసుకోమని విన్నవించారు. ఒకవేళ మెరుగైన వైద్యం అవసరమైతే ఎస్.కోట ఏరియా ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలని ప్రజలను కోరారు. సురక్ష క్యాంపులో పాల్గొన్న వైద్యులు, సిబ్బందిని కలిసి ఇప్పటివరకు ఎంతమందికి పరీక్షలు చేశారని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అక్కడున్న వృద్ధులతో మాట్లాడుతూ మీరు కచ్చితంగా కంటి పరీక్షలు చేయించుకోవాలని సలహా ఇచ్చారు..ఈ కార్యక్రమంలో పోతనాపల్లి సర్పంచ్ కూనిరెడ్డి వెంకటరావు, సంతగౌరమ్మపేట గోగాడ శ్రీను, నాయుడు, ఎస్.కోట తలారి సర్పంచ్ అనంత్, ఎస్.కోట మండల జేసీఎస్ కన్వీనర్ వాకాడ సతీష్, కొండబాబు, సోషల్ మీడియా కన్వీనర్ మామిడి బుజ్జి, సర్పంచ్లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ..

కొత్తగా 27వేల ఇళ్లు మంజూరు

-గురజాడ స్మారక భవన నిర్వహణకు నిధులు కేటాయింపు -జెడ్పి సమావేశంలో తీర్మానం

విశాలాంధ్ర-విజయనగరం: ఉమ్మడి జిల్లాలో కొత్తగా సుమారు 27వేల ఇళ్లను మంజూరు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు జెడ్పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావుపారు. విజయనగరం జిల్లాలో 15,040 ఇళ్లు, పార్వతీపురం మన్యం జిల్లాలో11,800 ఇళ్లకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. జెడ్పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అధ్యక్షతన జిల్లా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం బుధవారం జరిగింది. ప్రతిపాదిత ఇళ్లన్నీ వ్యక్తిగత ఇళ్లు మాత్రమేనని, ప్రస్తుతం కాలనీల్లో ఇళ్ల మంజూరు చేయడం లేదని ఆయన స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి, ఎంఎల్ఏలు శంబంగి వెంకట చినప్పలనాయుడు, బొత్స అప్పలనరసయ్య, అలజంగి జోగారావు, కడుబండి శ్రీనివాసరావు, ఎంఎల్సి ఇందుకూరి రఘురాజు, పలువురు జెడ్పిటిసిలు, ఎంపిపిలు మాట్లాడారు. తమ ప్రాంతంలోని గృహనిర్మాణ పరిస్థితి, సమస్యలపై చర్చించారు. వారి సూచనలను పరిగణనలోకి తీసుకొని కొత్త ఇళ్ల మంజూరుకు సమగ్ర ప్రాజెక్టు రిపోర్టును తయారు చేయాలని, రెండు జిల్లాల్లో హౌసింగ్ పిడిలను ఛైర్మన్ ఆదేశించారు. జెడ్పి సమావేశంలో ముందుగా గత సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న చర్యలను జెడ్పి సిఇఓ కె.రాజ్‌కుమార్ వివరించారు. గరుగుబిల్లి, బలిజపేట మండలాలను పార్వతీపురం విద్యుత్ సబ్‌డివిజన్‌లో చేర్చినట్లు తెలిపారు. విజయనగరం మండలంలో మరో పిహెచ్‌సి అనంతరం గృహ నిర్మాణం, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ పనులు, డిఆర్‌డిఏ, విద్య, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం తదితర పనులపై చర్చించారు.

శతశాతం ఇ-పంట నమోదు కావాలి

జిల్లాలో ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా, శతశాతం ఇ-క్రాప్ నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. వ్యవసాయ శాఖపై జరిగిన చర్చ సందర్భంగా, ఇ-పంట నమోదులో తలెత్తుతున్న పలు సమస్యలను ప్రజాప్రతినిధులు ప్రస్తావించారు. భూములతో సంబంధం లేకుండా, సాగు చేసిన ప్రతిపంటా ఇ-క్రాప్‌లో నమోదు కావాలని జెడ్పి ఛైర్మన్ కోరారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ కోసం పటిష్టమైన కార్యాచరణ రూపొందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్ గోవిందరావు తెలిపారు. జిపిఎస్ ఉన్న వాహనాలను మాత్రమే ధాన్యం రవాణాకు వినియోగిస్తామని, గోనె సంచులను మిల్లర్లే సమకూర్చుకోవాల్సి ఉంటుందని వారు స్పష్టం చేశారు.

ఆధార్ కార్డులో పొరపాటున వయసు తక్కువగా నమోదైన వారికి, వైద్య పరీక్షల అనంతరం అర్హులని తేలితే పింఛన్ మంజూరు చేసే అవకాశం ఉందని జెడ్పి ఛైర్మన్ తెలిపారు. దీనికోసం అటువంటి వారు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ధరఖాస్తు చేసుకుంటే, ఎంపిడిఓల ద్వారా ధరఖాస్తులు వస్తాయని, వారికి మెడికల్ బోర్డుకు పంపించి, వయసు నిర్ధారణ చేయడం జరుగుతుందని వివరించారు

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి కావాలి

ఉపాధి హామీ పథకం కింద నిర్మితమవుతున్న సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్ నెస్‌సెంటర్ల పనులు త్వరగా పూర్తిచేయాలని పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను జెడ్పి ఛైర్మన్ ఆదేశించారు.

గురజాడ స్మారక భవన నిర్వహణకు నిధులు

మహాకవి గురజాడ అప్పారావు స్మారక భవన నిర్వహణకు శాశ్వతంగా నిధులను కేటాయిస్తూ తీర్మానాన్ని.సమావేశంలో ఆమోదించారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ, గురజాడ గొప్పదనాన్ని కొనియాడారు. గురజాడ విరచిత కన్యాశుల్కం ఎప్పటికీ నిత్యనూతనమని అన్నారు. ఆయన రాసిన దేశమంటే మట్టికాదోయ్...దేశమంటే మనుజులోయ్ అనే పంక్తులు ప్రపంచానికి ఆదర్శమని పేర్కొన్నారు. అనంతరం జెడ్పి ఛైర్మన్ తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో డిసిసిబి ఛైర్మన్ వేచలపు వెంకట చినరామినాయుడు, డిసిఎంఎస్ ఛైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఉమ్మడి జిల్లాల జెడ్పిటిసిలు, ఎంపిపిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

27న కొత్త ఓటర్ జాబితా విడుదల

విశాలాంధ్ర - గజపతి నగరం: ఈనెల 27న కొత్త ఓటర్ జాబితా విడుదల జరుగుతుందని గజపతినగరం అసెంబ్లీ నియోజకవర్గ ఈఆర్వో వెంకటేశ్వరరావు అన్నారు గజపతినగరం తాసిల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం జరిగింది జాబితాలో పేర్లను పరిశీలించుకోవాలని అలాగే ఏమైనా మార్పులు ఉంటే తెలియజేయాలని సూచించారు. సమావేశంలో తాసిల్దార్ మరదాన అరుణకుమారి ఎన్నికల ఉప తాసిల్దార్ సతీష్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

విభిన్నప్రతిభా వంతులకు 14న ఉపకరణాల పంపిణీ

జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం: కేంద్ర ప్రభుత్వ పథకం కింద జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో నిర్వహిం చిన ప్రత్యేక శిబిరాల ద్వారా విభిన్న ప్రతిభావంతుల అవసరాలను గతంలో గుర్తించడం జరిగిందని, ఆ శిబిరాల్లో గుర్తించిన మేరకు ఈనెల 14వ న వారికి ఉపకరణాలు పంపిణీ చేసే ఏర్పాట్లు చేస్తున్నట్టు జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు వెల్లడించారు. నగరంలోని రాజీవ్ క్రీడామైదానంలో ఈ కార్యక్రమం నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తుందన్నారు. పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ చొరవతో మన రాష్ట్రంలోనే తొలిసారిగా ఈ క్యాంపులు నిర్వహించుకోవడం జరిగిందని, ఈ క్యాంపులు విభిన్న ప్రతిభా వంతులకు ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం జరిగిన జెడ్పీ సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు వెల్లడించారు. జిల్లాలో నిర్వహించిన 7 ప్రత్యేక క్యాంపుల ద్వారా 2,431 మంది విభిన్నప్రతిభావంతులకు రూ.3.22 కోట్ల విలువైన ఉపకరణాలు పంపిణీ చేయనున్నట్టు ఎం.పి.బెల్లాన చంద్రశేఖర్ చెప్పారు.

జనరంజకంగా జగనన్న ఆరోగ్య సురక్ష

సోంపురంలో ఎమ్మెల్సీ ఇందుకూరి, ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-వేపాడ: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నియోజకవర్గంలో జనరంజకంగా జరుగు తోందని ఎస్ కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. మండలంలోని సోంపురం గ్రామంలో మంగళ వారం నిర్వహించిన జగనన్నఆరోగ్య సురక్ష శిభిరాన్ని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా శిభిరంలోని అన్ని స్టాల్స్ ను పరిశీలించారు.వైద్యులతో ఓపి పై ఆరాతీయగా సుమారు 300మంది రోగులకు వైద్య చికిత్సలు అందించి మందులు, కళ్ళ జోళ్ళు పంపిణీ చేసినట్లు చెప్పడంతో ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు హర్షం వ్యక్తం చేసారు. అలాగే గ్రామంలోని 740కుటుంబాలలో 2వేల 56మందికి పైగా వివిధ రకాల వైద్య పరీక్షలు జరిపినట్లు వైద్యసిబ్బంది తెలిపారు. సర్పంచ్ మురిపిండి గంగరాజు, ఎంపీటీసీ ఆకుల సత్తిబాబు, మండల యువజన విభాగం అధ్యక్షులు ఉగ్గిన శ్రీనుల సహాయ సహ కారంతో సురక్ష శిభి రం నిర్వహించగా పంచాయతీ రాజ్ జోనల్ ఇంచార్జి మెరపల సత్యనారాయణ, స్టేట్ నెడ్ క్యాప్ డైరెక్టర్ చలుమూరి పద్మావతి, మండల పార్టీ అధ్యక్షులు ముమ్ములూరి జగ్గిబాబు, ఎంపీడీఓ పట్నాయక్ తదితరులు పాల్గొని పలువురికి కళ్లద్దాలు పంపిణీ చేసారు. అలాగే ఐసీడీఎస్ సూపర్వైజర్ కామేశ్వరి సారథ్యంలో అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాల్ అందరినీ ఆకర్షించింది. ఈ వైద్యశిభిరంలో వేపాడ బొద్దాం పీహెచ్ సి ల వైద్యాధికారులు డాక్టర్ ధరణి, అజయ్ కుమార్, ఆరోగ్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

జామి: గతంలో గ్రామాల్లో వైద్య సేవలు ప్రజలకు అందేవి కావని, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించారని, అందులో భాగంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఎస్. కోట ఎమ్మెల్యే కడు బండి శ్రీనివాస రావు తెలిపారు. గ్రామాల్లో ప్రస్తుతం మెరుగైన ఉచిత వైద్య సేవలు అందుతున్నాయన్నారు. మండలంలోని జెడివలసలో జరుగుతున్న జగనన్న సురక్ష శిబిరాన్ని ఆయన బుధవారం సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఇటువంటి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత మన ఆంధ్రప్రదేశ్ కే దక్కుతుందన్నారు. ప్రతి పేదవాడికి ఉన్నతమైన వైద్యం అందాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. అందులో భాగంగా గ్రామాల్లో ప్రతి ఇంటిని జల్లెడ పడుతున్నామన్నారు. ప్రతి వ్యక్తి తాలూకా ఆరోగ్య నివేదిక ప్రభుత్వం వద్ద ఉండేలా చర్య తీసుకుంటున్నామన్నారు. ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గొర్లె సరయు, ఎంపీపీ ఎస్. అరుణ, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొర్లె రవికుమార్, స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

నగర అందాలను మరింత ఇనుమడింప చేసే విధంగా కృషి : కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగర అందాలను మరింత ఇనుమడింప చేసే విధంగా కృషి చేస్తున్నామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. ఈ మేరకు బుధవారం మయూరి జంక్షన్ నుండి అంబేద్కర్ జంక్షన్ వరకు జరుగుతున్న రహదారి అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. పోలీస్, ఆర్ అండ్ బి, కార్పొరేషన్ శాఖల అధికారులతో ఆ ప్రాంతమంతా కలియతిరిగారు. పెద్ద చెరువు ట్యాంక్బండ్ రోడ్డు ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న ఫౌంటెన్ల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రహదారి విస్తరణ, ట్రాఫిక్ ఐలాండ్ అభివృద్ధి చర్యలపై అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆర్ శ్రీరాములనాయుడు మాట్లాడుతూ మయూరి జంక్షన్ నుండి అంబేద్కర్ జంక్షన్ వరకు జరుగుతున్న రహదారి అభివృద్ధి పనులు పైడితల్లమ్మ జాతర సమయానికల్లా పూర్తి చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నా మన్నారు. అన్ని శాఖల సమన్వయంతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. జంక్షన్లు మరింత అందంగా ఆకర్షణయంగా దర్శనమిచ్చే విధంగా రూపుదిద్దుకోనున్నట్లు చెప్పారు. ఆర్ అండ్ బి డిఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ 3.40 కోట్ల రూపాయలతో మయూరి నుండి అంబేద్కర్ జంక్షన్ వరకు రహదారి విస్తరణ పనులు చేపట్టామన్నారు. డివైడర్ పనులు జరుగుతున్నాయని,అవి పూర్తయిన వెంటనే బిటి రహదారి వేసేందుకు ఉపక్రమించనున్నట్లు చెప్పారు. అనుకున్న సమయాన్ని కన్నా ముందుగానే రహదారి విస్తరణ పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డిఎస్పి డి విశ్వనాథ్, వైసీపీ నాయకులు రవిచంద్ర, యడ్ల రాజేష్, కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ బొబ్బిలి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి దివ్య సముఖమునకు

O.S. 18/2021

బిట్వీన్:

బత్తిన నరసింహం వగైరాలు....వాదులు

ఎండ్:

టిల్లపూడి వరలక్ష్మి వగైరాలు..... ప్రతివాదులు

To,

D3

పేరూరి రాణి భర్త సూర్యనారాయణ,

రామభద్రపురం గ్రామం, రామభద్రపురం

మండలం, విజయనగరం జిల్లా.

పై నెంబరు దావాలో యిందలి ప్రతి వాదులపై మార్టుగేజ్ ప్రాపర్టీ సేల్ చేసి సొమ్ము రాబట్టే నిమిత్తం సదరు దావాను దా ఖలు చేసియున్నారు. సదరు దావా వాయిదా తేది:10-10-2023కి వాయిదా అయి వున్నది. సదరు వాయిదా దినమున పై కోర్టు లో 10.30 గం.లకు స్వయంగా కాని, వకీ లు గారి ద్వారా హాజరు కావలెను. లేని పక్ష మున మీ పై పరోక్షంగా తీర్మానించబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.

(బై ఆర్డర్)

బొబ్బిలి

తేది: 01-10-2023

పి.మణికేశ్వర సాయి

వాది తరఫున వకీలు

జగనన్నఆరోగ్య సురక్షలో అంగన్వాడీ స్టాళ్ల ఏర్పాటు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల్లో అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది ఆద్వర్యంలో అంగన్వాడీ స్టాళ్లను ఏర్పాటుచేసి అందరికీ పోషకాహార విలువలుగూర్చి తెలియజేస్తున్నట్లు ఎంపిడిఒ కృష్ణ మహేష్ రెడ్డి,ఐసీడీఎస్ పిఒ సిహెచ్, సుగుణకుమారి, ఈఓపిఆర్డీ వర్మలు తెలిపారు. బుధవారం నిడగల్లు గ్రామ సచివాలయంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఏర్పాటుచేసిన స్టాల్ వద్ద సిబ్బందితో కలిసి మాట్లాడారు. గర్భవతులు, బాలింతలు మరియు ఆరు సంవత్సరాల లోపు పిల్లలలో రక్త హీనత, లోపపోషన నివారణకు పోషకాహార ప్రదర్శన చేస్తున్నట్లు తెలిపారు.గ్రామాల్లో లభించేమునగాకు ప్రత్యేకత గూర్చి వివరించారు.గ్రామాల్లోని లభించే కూరగాయలు, ఆకుకూరలు వల్ల కలిగే ఉపయోగాలు వివరించారు.అంగన్వాడి కేంద్రాల ద్వారా మెరుగైన పోషకాహార సేవలు అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నాపల్లెంలో సమతుల్య ఆహారంగూర్చి చెబుతూ పలురకాల పోషకాహారాలు, కూరగాయలు పళ్ళు ప్రదర్శననునిర్వహించారు.జిల్లా కలెక్టర్, జిల్లా పిడి అదేశాలు సూచనలు సలహాల మేరకు అన్ని సచివాలయంలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల్లో స్టాళ్లు ఏర్పాటుచేసి అందరికీ పోషకాహార విలువలు గూర్చి తెలియజేస్తున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో నాయకులుఅరుద్రమ్మ, టి సూర్యనారాయణ, గాజాపు శ్రీనివాసరావు, తిరుపతిరావు, బర్ల సింహాచలం నాయుడు, రాజశేఖర పాత్రుడు,అంగన్వాడీ కార్యకర్తలు గంట జ్యోతిలక్ష్మి, తెంటు జయలక్ష్మి, జె.అనసూయమ్మ, తెర్లి నాగమణి, వై.రాజమణి సెక్రెటరీ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే అలజంగి జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతీ కుటుంభానికి ఉచితంగా వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు.బుధవారం మండలంలోని పుట్టూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహణ-రోగులకు అందిస్తున్న ఉచిత వైద్య పరీక్షలు, మందులు పంపిణీ ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఒక్కరూ కూడా వైద్యం కోసం అప్పులు పాలు కాకుండా, అందరికీ అందుబాటులో ప్రభుత్వ వైద్యం అనే సరికొత్త ఆలోచనతో ఇప్పటికీ కుటుంబ డాక్టర్ విధానం అమలు చేయడం జరిగినదని అలానే నేడు ఈ కార్యక్రమం ద్వారా గ్రామాలలో గల అన్ని కుటుంబాలకు పూర్తి స్థాయిలో వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని ఈ కార్యక్రమం ద్వారా 7 రకాల వైద్య పరీక్షలు చేయడంతో పాటుగా 151రకాల మందులను కూడా రోగులకు ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. అయితే ఈ ప్రక్రియ ఒక్క రోజులో ముగిసేది కాదని, ఇది నిరంతర ప్రక్రియ అని అందరూ కూడా వైద్య సేవలను చక్కగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బలగ రేవతమ్మా, ఎంపీపీ మజ్జి శోభారాణి, స్థానిక సర్పంచ్ గుంటిరెడ్డి సతీష్ కుమార్, ఎంపీటీసీ ఎగిరెడ్డి రమణ మూర్తి, మండల పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, ఆత్మ చైర్మన్ వై తిరుపతి రావు, సీనియర్ నాయకులు వి దానబాబు, మర్రాపు ధనుంజయ్, డి సింహాచలం, పి శ్రీనివాసరావు, బక్కు సూర్యనారాయణ, తెలు శ్రీను స్టేట్ డైరెక్టర్ ఎస్ తిరుపతి రావు, వైసీపీ సీనియర్ నాయకులు బలగ నాగేశ్వరరావు, మజ్జి శేఖర్, మండల అధికారులు ఎంపిడిఓ, ఎమ్మార్వో, వైద్య శాఖ అధికారులు, వైద్యులు, వైద్య సిబ్బంది, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పేద ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు

విశాలాంధ్ర -సీతంపేట: మండలం గొయిది సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష, ఉచిత వైద్య పరీక్షలతో పాటు వైద్య కార్యక్రమములో పాల్గొన్న పాలకొండ శాసన సభ్యురాలు విశ్వసరాయి కళావతి, ఐటీడీఏ పిఓ కల్పన కుమారి పాల్గొన్నారు.ఈ సందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలకు చేరువ కావడానికి ఇప్పటికే అనేక పథకాలను అందిస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి , తాజాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజల సంరక్షణ కోసం ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం 45 రోజులపాటు ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా అందరికీ ఉచిత ఆరోగ్య పరీక్షలు చేస్తూ... ఇంటింటికి వెళ్లి వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టుగా, స్థానికంగానే స్పెషలిస్ట్ డాక్టర్లతో ప్రజలకు కావాల్సిన వైద్యం అందించటం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే గ్రామ స్థాయి నుంచి జిల్లా కలెక్టర్ స్థాయి వరకు అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములేనని తెలిపారు. మొత్తం 10,032 సచివాలయాల పరిధిలో విలేజ్ క్లినిక్స్ అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్న ఎమ్మెల్యే గారు ప్రతి పీహెచ్సీ లోను ఇద్దరు డాక్టర్లను అందుబాటులో ఉంచుతున్నామని, ప్రతి గ్రామాన్ని, ప్రతి ఇంటిని ఆరోగ్య సురక్ష లో భాగంగా జల్లెడ పట్టి, అవసరమైన ఆరోగ్య పరీక్షలు చేసి ప్రజలకు కావలసిన వైద్య సదుపాయాలను అందిస్తామని తెలిపారు.రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్న ఎమ్మెల్యే ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి నయమయ్యే వరకు తోడుగా ఉంటామని స్పష్టం చేశారు. ప్రతి పీహెచ్సీ పరిధిలో అంబులెన్స్ అందుబాటులో ఉండేలాగా కూడా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఒక డాక్టర్ పీహెచ్ సీలో ఉంటే మరో డాక్టర్ అంబులెన్స్ లో ఊర్లోకి వెళ్లి వైద్య సేవలు అందిస్తారని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో, ఎంపిపి బిడ్డిక ఆదినారాయణ, జెడ్పీటీసీ ప్రతినిధి సవర రాము, ఎంపిడిఓ కె గీతాంజలి, మండల ఉన్నత అధికారులు, మండల వైద్య అధికారులు, స్థానిక ఎంపీటీసీ నిమ్మక హరిప్రసాద్, స్థానిక సచివాలయ సిబ్బంది, సర్పంచులు, కన్వీనర్ లు, వోలెంటీర్స్, ఎంపిటిసిలు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

నిడగల్లులో 450మంది రోగులకు వైద్య సేవలు

సీతానగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభంచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష రోగుల పాలిటవరమని డిఐఓ డాక్టర్ జగన్మోహన్, ఎంపిడిఓ కృష్ణ మహేష్ రెడ్డిలు తెలిపారు.బుధవారం నాడు మండలంలోని నిడగల్లు గ్రామ సచివాలయంలో మూడోరోజు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభం చేశారు.శిబిరంవద్ద ఏర్పాటు చేసినఐదు కౌంటర్ల ద్వారా అందజేస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. 450మందికి పైగా రోగులకు వైద్యసేవలు అందించారు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జెఏఎస్ హెల్త్ క్యాంప్ లకు రెండువారాల ముందుగానే వైద్య సిబ్బంది, గ్రామ వాలంటీర్లు ఇంటింటి ఆరోగ్య సర్వే ప్రారంభించి పూర్తిచేసి అవసరమైన వారికి టోకెన్లు అందజేశారని తెలిపారు.18ఏళ్లు దాటినవారికి బిపి షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరుగుతుందన్నారు.వైద్యశిబిరంలో పెదంకలం, సీతానగరం పిహెచ్‌సి వైద్యులు రాధాకాంత్,శిరీష, ఇద్దరు స్పెషలిస్ట్ వైద్యులు అప్పారావు, శ్రీరేఖతనిఖీలు నిర్వహించి మందులు అందజేశారు.కంటి తనిఖీలు కూడా నిర్వహించారు.అంగన్వాడీ సిబ్బంది పౌష్టికాహారం స్టాల్ ఏర్పాటు చేయగా ఐసీడీఎస్ పిఓ సుగుణ, ఎంపిడిఓ మహేష్ రెడ్డి, పరిపాలన అధికారి ప్రసాద్, ఈఓపి ఆర్డీ వర్మ, ఎంఈఓ సూరిదేముడు, ఆర్ఐ శ్రీనివాసరావు, హెచ్ ఎం శివున్నాయుడు,సర్పంచ్ అరుద్రమ్మ, వైస్ఎంపిపి టి సూర్యనారాయణ, నాయకులు గాజాపు శ్రీనివాసరావు, పరువాడ తిరుపతిరావు, బర్ల సింహాచలంనాయుడు, ఎస్.రాజశేఖర పాత్రుడు,అంగన్వాడీ కార్యకర్తలు గంట జ్యోతిలక్ష్మి, తెంటు జయలక్ష్మి, జె.అనసూయమ్మ, తెర్లి నాగమణి, వై.రాజమణి సెక్రెటరీ తిరుపతిరావు, వి ఆర్ ఓ మోహినీ, ఏఎన్ఎం గౌరీ,ఎంఎల్ హెచ్ పి దరణి, నిడగల్లు సచివాలయంసిబ్బందితో పాటు వివిధ సచివాలయంల సిబ్బంది,వైద్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. వైద్య సేవలు, వివిధ కౌంటర్ల ఏర్పాటు, వివిధ రకాల సేవలు పట్ల ప్రజలు, రోగులు సంతృప్తి వ్యక్తంచేశారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ను జయప్రదం చేయండి :

కమిషనర్ అప్పలనాయుడు

పార్వతీపురం టౌన్: నేడు స్థానిక జూనియర్ కాలేజి మైదానంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడు కోరారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డా.ప్రతిమా దేవిగైనకాలజిస్ట్) డా.జి శ్రావణ్ కుమార్ - (ఎముకల వైద్యులు), డా.కె శ్యామల - (కంటి వైద్యులు), డా.డి రామ్మోహన్ రావు - (జనరల్ సర్జన్), డా.స్వర్ణ మృదుల - (దంతా వైద్యులు), డా. దాక్ష్య రామ్ - (ఎంబిబిఎస్), డా.మనోజ్ఞ రమణి-(ఎంబిబిఎస్), ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 5,6,7,8,9,10,11,12 సచివాలయల పరిధిలో ఉన్న ప్రజలతో పాటు మిగతా వారు కూడా ఈ సేవలు వినియోగించుకోవాలని కోరారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా 7 రకాల వైద్య పరీక్షలు చేపించి, 158 రకాల ఉచిత మందులు అందచేసి పూర్తి ఉచిత వైద్యం అందజేస్తారు.

పేదలకు నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పునీతుని పేరిట స్థానిక పండా వీధిలో ఉన్న పట్టణ ఆర్ సి యం చర్చ్ ఫాదర్ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో నిరుపేద వర్గానికి చెందిన 30 కుటుంబాలకు ఆహార పదార్థాలు, వస్త్రాలు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో పునీత విన్సెంట్ డిపాల్ సొసైటీ పురుషుల విభాగం అధ్యక్షులు ఎన్ గోపాల్ నాయుడు మహిళా విభాగం అధ్యక్షురాలు కె లీలారాణి తదితరులు పాల్గొన్నారు.

బాగువలస లో బాబు తో నేను...

విశాలాంధ్ర-సాలూరు రూరల్: చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ తెదేపా శ్రేణులు ప్రతీ రోజూ వినూత్నమైన నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా బుధవారం బాగు వలసలో బాబు తో నేను అని ప్లకార్డులను ప్రదర్శిస్తూ మోకాళ్లపై నిల్చొని నిరసన తెలియజేశారు.మండల పార్టీ అధ్యక్షుడు ఆముదాల పరమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి నియోజకవర్గ తెదేపా ఇంఛార్జ్ గుమ్మిడి సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయ కక్షతోనే చంద్రబాబు ను స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఇరికించి అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. అవినీతి కేసులలో జగన్ జైలుకి వెళ్లారని, చంద్రబాబు కు కూడా అవినీతి మరక అంటించాలని ప్రయత్నిస్తున్నారన్నారు. వైకాపా ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతోందన్నారు. అరాచక పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు.రాబోవు ఎన్నికలలో ప్రజలంతా తెదేపాకు మద్దతు తెలిపి ప్రజాస్వామ్యాన్ని బ్రతికించాలని కోరారు.మాజీ ఎమ్మెల్యే ఆర్.పి.భంజ్‌దేవ్ మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. కార్యక్రమం లో ఆయనతో పాటు పట్టణ పార్టీ అధ్యక్షుడు నిమ్మాది తిరుపతి రావు,తెదేపా నాయకులు మత్స.శ్యాం, అప్పికొండ రమాదేవి పాల్గొన్నారు.

దీర్ఘకాలిక గిరిజన సమస్యలు పరిష్కరించండి

పీఓకి ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘ నాయుకులు వినతి

విశాలాంధ్ర-కురుపాం: జియ్యమ్మవలస మండ లం లో జగన్నకు చెబుదాం కార్యక్రమంలో దీర్ఘకాలిక గిరిజన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అందులో భాగంగా రామభద్రపురం లో మంజూరు అయినా క్రీడా పాటశాల భూములిచ్చిన గిరిజన రైతులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని రావాడ వట్టిగెడ్డ రిజర్వాయర్ క్రింద ఉన్న తూర్పు ముఠా కు వెళ్ళే(చాఫ్టా) రహదారి పై కాజ్ వే నిర్మించాలని రావాడ పరిధిలో ఉన్న రాతి క్వారీ కి మైనింగ్ అదికాలు నుంచి పర్మిషన్ ఇప్పించాలని అసంపూర్తిగా నిలిచిపోయిన పెదదోడ్డ, నిడగల్లు గూడ,చినతోలుమండ గూడ స్కూల్ బిల్డింగ్ పూర్తి చెయ్యాలని మరువాడలో అంగన్వాడీ రామభద్రపురం స్మశాన వాటిక అర్ధాంతరంగా నిలిచిపోయిన భవనాలు పూర్తిచేయాలని పిటిజీ గ్రామాలైన పందులవాని వలస,లోతువాని వలస,చిలకలవాని వలస, పసుపువాని వలస,పొట్టిదొర వలస,సింగిపురం వలస గ్రామాలకు పక్క రోడ్లు ను మంజూరు చేయాలని పామాయిల్ వ్యర్థాలను వట్టిగెడ్డలో కలుషితం చేస్తున్న పామాయిల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో ఆ గిరిజన సంఘ నాయుకులు ఆరిక చంద్రశేఖర్, ఆరిక చలపతి రావు,ఎస్.మణికేశ్వరావు, వాటక సింహాచలం,,శ్రీనివాస రావు,అప్పలనాయుడు, కె.శ్రీనివాస రావు పాల్గొన్నారు.

డాక్టర్ వైయస్సార్ పొలంబడిలో కీటక ప్రదర్శనశాల ఏర్పాటు

విశాలాంధ్ర-పాచిపెంట : మిత్ర పురుగులను మరియు శత్రు పురుగులను గుర్తించి మిత్ర పురుగులను సంరక్షిస్తూ పర్యావరణానికి హాని జరగకుండా తక్కువ ఖర్చుతో నిరంతర పంట పరిసరాల విశ్లేషణ ద్వారా ఆరోగ్యవంతమైన పంటను పండించడమే డాక్టర్ వైయస్సార్ పొలంబడి లక్ష్యమని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు . మండలంలో గల కర్రివలస పంచాయతీ అమ్మ వలస గిరిజన గ్రామంలో 11వ వారం డాక్టర్ వైయస్సార్ పొలంబడి కార్యక్రమం బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయాధికారి తిరుపతిరావు మాట్లాడుతూ విచక్షణ రహితంగా పురుగుమందులను వాడటం వలన శత్రు పురుగులతో పాటు మిత్ర పురుగులు కూడా చనిపోతాయని కాబట్టి మిత్ర శత్రు పురుగులను గుర్తించగలిగి మిత్ర పురుగుల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పుడు ఎలాంటి పురుగు మందులు పిచికారి చేయకూడదని మిత్ర శత్రుగుల గుర్తింపు కోసమే పొలంబడిలో కీటక ప్రదర్శనశాల ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు .కందిరీగలు తూనీగలు అక్షింతల పురుగు సాలీడు గొల్లభామలు వంటి పురుగులు అన్ని మిత్ర పురుగులని ఇవి పంటలను పాడు చేసే ఇతర పురుగులను మరియు వాటి గుడ్లను తిని బ్రతుకుతాయని వీటి సంఖ్య ఎక్కువగా ఉన్నప్పుడు ఎలాంటి పురుగు మందులు పిచికారీ చేయరాదని తెలిపారు .మ్యాజిక్ వరి ప్రదర్శన ఏర్పాటు చేశారుఈ సందర్భంగా రైతులలో ఆసక్తిని పెంపొందించేందుకు మ్యాజిక్ వరి బియ్యాన్ని ప్రదర్శించారు ఈ బియ్యం నీటిలో వేసిన అరగంటలో అన్నం గా మారుతుందని దీనిని వండుకోనవసరం లేదని తెలిపారు ఇది తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ జిల్లాలో ఒక రైతు పండిస్తున్నాడని తెలుపుతూ నీటిలో వేసిన బియ్యం అందంగా మారడాన్ని మహిళా రైతులకు చూపించారు మహిళా రైతులందరూ దీనిని ఆసక్తిగా తిలకించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద అప్పారావు ఐ సి ఆర్ పి విజయ్ సి ఆర్ పి తిరుపతి నాయుడు మరియు రైతులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు బహిరంగ సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: విశాఖ ఉక్కు పరిరక్షణకై నేడు విశాఖపట్నంలో కూర్మన్న పాలెం స్టీల్‌ప్లాంట్ ఆర్చ్ వద్ద సాయంత్రం నాలుగు గంటలకు జరుగు బహిరంగ సభలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి గొర్లి వెంకటరమణ,పాకల సన్యాసిరావు,బంకురు సూరిబాబు కోరారు.ఈ బహిరంగ సభలో అఖిలభారత సిపిఎం కార్యదర్శి సీతారాం ఏచూరి గారు పాల్గొంటారని అన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో అతిపెద్ద ప్రభుత్వరంగ సంస్థ విశాఖస్టీల్ ప్లాంట్ లక్షల కోట్ల విలువచేసె ప్లాంటు ఎందరో ప్రాణత్యాగాలు,భూమిత్యాగాలు చేసి,పోరాటాలు చేసి కర్మాగారాన్ని ఏర్పాటు చేసుకున్నారు.వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధి,ఉపాదిలో ఒకభాగమే ఉక్కుకర్మాగారం.దీనిని కేంద్ర ప్రభుత్వం కార్పొరేటర్లకు అమ్మేస్తుంది దీనిని ప్రజలంతా ఖండించాలని కోరారు.

లోతిగడ్డలో జగనన్న ఆరోగ్య సురక్ష కు విశేష స్పందన

విశాలాంధ్ర-మెంటాడ : మండలంలోని లోతిగడ్డ పంచాయతీ పరిధిలో గల ఆంధ్ర ఆశ్రమ పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గ్రామ సర్పంచ్ భీమారావు వైస్సర్పంచ్ సూరెడ్డి పైడుపు నాయుడు ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల వైయస్సార్ కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు రాయిపల్లి రామారావు మాట్లాడుతూ యువ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం గా గుర్తించి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం ఎంతగానో పేద ప్రజలకు ఉపయోగపడుతుందని అనారోగ్యంకి గురైన రోగులు వేరే ప్రాంతాలకు వెళ్లి వైద్య సహాయం పొందే కంటే ప్రజల ముంగిటకు వైద్య సేవలను అందించడం జరుగుతుందని ఈ వైద్య సేవలు ఎంతగానో ఉపయోగపడుతూ ఉన్నాయని వినియోగించుకుంటూ వస్తున్నారని మైదాన ప్రాంతాల కంటే గిరిజన ప్రాంతాల్లో స్పందన ఎక్కువగా ఉందని ఈశ్వరరావు సుమారు 500 మంది వరకు గిరిజనులు పాల్గొని ఉచితంగా వైద్య సేవలు పొందారని అలాగే మిగిలిన గ్రామాల్లో జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరాలలో ప్రజలు పాల్గొని వైద్య సేవ పొందాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సాయి ఈశ్వర్ రావ్ మాట్లాడుతూ సుమారు 1%శీ%7 రకాలవ్యాధులకు సంబంధించి వైద్యులు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొంటున్నారని ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించి మెరుగైన వైద్యం కొరకు విజయరామవరం విశాఖపట్నం ప్రాంతాల్లో ఉచితంగా వైద్య సేవలు పొందే విధంగా ఆరోగ్య సురక్ష కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు ఆరు ఏడు రకాల వ్యాధులకు సంబంధించి రక్త పరీక్షలు చేయడమే కాకుండా రోగాలుతో బాధపడిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో మండల వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిపిల్లి రామారావు సచివాలయల కన్వీనర్ కనిమేరక శ్రీనాథ్ ఎంపీడీవో త్రివిక్రమ రావు వైద్యాధికారులు జలాన్ భాష లోకప్రియ సచివాలయ సిబ్బంది ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఎ పరిధిలో జరుగుతున్న ఇంజనీరింగ్ పనులను వేగవంతం చేయాలని ఐటిడిఎ పీవో కల్పనకుమారి అన్నారు. బుధవారం అన్ని శాఖల ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.పీవో కల్పనా కుమారి మాట్లాడుతూ గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని అన్నారు. జల జీవన్ మిషన్ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. హౌసింగ్ లే అవుట్లకు నీరు సౌకర్యం కల్పించాలని అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం పనులను పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో ఉన్న విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ప్రాధాన్యత భవనాలను పూర్తి చేయాలని పీఆర్ అధికారులకు సూచించారు. పర్యాటక ప్రాజెక్ట్ పనులను త్వరగా పూర్తి చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఏకలవ్య పాఠశాల భవన నిర్మాణాలను

జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి

ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పిలుపునిచ్చారు. ఎస్.కోట మండలం, సంతగైరమ్మపేట గ్రామ సచివాలయం వద్ద బుధవారం ప్రారంభమైన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ పథకం కింద, వివిధ వ్యాధులకు చికిత్సను వీలైనంత వరకు రోగుల ఇంటి వద్దకే విస్తరించి, వారిని ఆరోగ్యశ్రీకి రెఫర్ చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేసారు. రాష్ట్రంలో కోటి 60 లక్షల కుటుంబాలను వైద్య బృందాలు కలిసి ఏడు రకాల వైద్య పరీక్షలను నిర్వహించను న్నారని, గ్రామాలలోనే సురక్ష క్యాంపులను నిర్వహించి వారికి కావలసిన వైద్య సహాయాన్ని అందించనున్నారని తెలియజేసారు. జగనన్న ఆరోగ్య సురక్షతో మరింత మెరుగైన వైద్యం అందించడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టారని, స్థానికంగానే స్పెషలిస్ట్ డాక్టర్లతో ప్రజలకు కావాల్సిన వైద్యం అందించటం కోసమే ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమని పేర్కొన్నారు. మొత్తం 10,032 సచివాలయాల పరిధిలో విలేజ్ క్లినిక్స్ అందుబాటులోకి తెచ్చారని, ప్రతి పి.హెచ్.సి లోను ఇద్దరు డాక్టర్లను అందుబాటులో ఉంచుతున్నారని, ప్రతి గ్రామాన్ని, ప్రతి ఇంటిని ఆరోగ్య సురక్షలో భాగంగా జల్లెడ పట్టి, అవసరమైన ఆరోగ్య పరీక్షలు చేసి ప్రజలకు కావలసిన వైద్య సదుపాయాలను అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన ఆరోగ్య శిబిరములను సందర్శించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంపూర్ణ పౌష్టికాహారాన్ని పరిశీలించారు. వైద్య శిబిరమునకు విచ్చేసిన పలువురు వయోవృద్ధులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వైద్యులకు, వైద్య సిబ్బందికి పలు సూచనలు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో, ఎస్.కోట ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, సర్పంచ్ గోగాడ కళావతి, ఎం.పి.టి.సి కూనిరెడ్డి శ్రీదేవి, నాయకులు రవిరాఘవరావు, గోగాడ అప్పారావు, గోగాడ శ్రీనివాసరావు, చలుమూరి దేముడు, గోగాడ ఈశ్వరరావు, గోగాడ కృష్ణంనాయుడు, పంచాయితీ విస్తరణాధికారి లక్ష్మి, వైద్యాధికారులు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఐ.సి.డి.ఎస్ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినంగా ప్రకటించాలి

బీజెపి నియోజకవర్గ సమన్వయకర్త సంజీవి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఆగస్టు 23వ తేదీని జాతీయ అంతరిక్ష దినంగా ప్రభుత్వం ప్రకటించాలని బిజెపి పార్వతీపురం నియోజకవర్గ సమన్వయకర్త సొండి .సంజీవి అన్నారు. బుధవారం చంద్రయాన్-3 మిషన్ చారిత్రాత్మక సాఫల్యాన్ని ఉత్సవముగా జరుపుకోవ దంపై జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు సూచనల మేరకు సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ చంద్రుని చెంతకు చేరుకోవడం కోసం తలపెట్టిన చంద్రయాన్ -3 యొక్క చారిత్రాత్మక సాఫల్యాన్ని యావత్తు దేశము ఒక ఉత్సవముగా జరుపుకుంటుందన్నారు.ఇది కేవలం మన స్పేస్ ఏజెన్సీ యొక్క విజయము మాత్రమే కాదు.భారతదేశము యొక్క అంతరిక్ష పరిశోధన పురోగతికి, శాస్త్ర సాంకేతిక రంగ నైపుణ్యతను ప్రపంచ దేశాలకు చాటి చెప్పడమే అన్నారు. భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తల నిరంతరమైన కృషికి ఫలితం అన్నారు.చంద్రుని దక్షిణ ధ్రువం సమీపములో అడుగి డిన మొట్టమొదటి దేశం భారతదేశం అన్న ఖ్యాతిని మనం సంపాదించుకోగలిగామని చంద్రయాన్ -3 అంతరిక్ష కార్యసాధనలో మన మహిళా శాస్త్రవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం మహిళా సాధికారత కు నిదర్శనమన్నారు. అంతరిక్ష కార్యక్రమం పట్ల మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృష్టి కోణానికి, మార్గదర్శక నాయకత్వానికి అభినందన కృతజ్ఞతలు మనం చెప్పుకోవాలని అందుకే ఆగస్టు 23ని జాతీయ అంతరిక్ష దినముగా పాటించుకోవాలనుకోవడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కిసాన్ మోర్చా జనరల్ సెక్రటరీ బేత నాగభూషణరావు, జిల్లా ట్రెజరర్ ఆర్ ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ సిబ్బంది ప్రతిరోజూ క్షేత్రస్థాయి పరిశీలన చేయాలి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఇకనుండి ఇంజనీరింగ్ సిబ్బంది ప్రతిరోజూ క్షేత్రస్థాయి పరిశీలనలు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్ శ్రీరాముల నాయుడు ఆదేశించారు. ఇందులో భాగంగా బుధవారం ఉదయం వివిధ ప్రాంతాలలో పర్యటించి అభివృద్ధి పనుల నాణ్యతా ప్రమాణాలను గమనించారు. కొన్నిచోట్ల సిసి రోడ్లు, కాలువల నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు లోపించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇక నుండి నిర్మాణాలలో నాణ్యతా లోపాన్ని సహించబోమని హెచ్చరించారు. వీటి అగ్రహారం, బీసీ కాలనీలో నిర్మితమవుతున్న వాటర్ ట్యాంక్ నిర్మాణాలను పరిశీలించారు. అలాగే మజ్జిపేట, బీసీ కాలనీలలో ఏర్పాటవుతున్న సిసి రోడ్లు, కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా బీసీ కాలనీలో నిర్మితమవుతున్న సిసి రోడ్డు నాణ్యతా లోపాన్ని గమనించారు. తక్షణమే ఇంజనీరింగ్ అధికారులకు పిలిచి సిసి రహదారి నిర్మాణ విషయంలో మరోసారి నాణ్యత ప్రమాణాలను పునః పరిశీలించాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాలలో కొంతమేర ఆక్రమణలకు గురైనట్లు గుర్తించారు. 24 గంటల లోపు ఆక్రమణలు తొలగించే విధంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని అసిస్టెంట్ సిటీ ప్లానర్ అమాజీరావుకు ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగరంలో జరిగిన అభివృద్ధి పనులు పూర్తి నాణ్యత ప్రమాణాలతో జరగాల్సిందేనన్నారు. ఈ క్రమంలో ప్రతిరోజూ నిర్మాణ పరిస్థితులను గమనిస్తామన్నారు. రహదారులపై ఆక్రమణలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. జరుగుతున్న అభివృద్ధిలో ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ నగరపాలక సంస్థ ఈకే శ్రీనివాసరావు ఏసీపీ అమ్మాజీ రావు పాల్గొన్నారు.

సీతంలో ధ్యానం ద్వారా 'నీలో దాగి ఉన్న నిజమైన సామర్థ్యాన్ని తెలుసుకో' అనే అంశంపై ఒక రోజు సెషన్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక గాజులరేగ పరిధిలో గల సీత ఇంజనీరింగ్ కళాశాలలో"ధ్యానం ద్వారా నీలో దాగి ఉన్న నిజమైన సామర్థ్యాన్ని తెలుసుకో" అనే అంశంపై ఒక రోజు సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్రహ్మకుమారీస్ సిస్టర్ లు మాధురి, వైష్ణవి, మంజూష అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా సిస్టర్ వైష్ణవి మాట్లాడుతూ "జీవితం అనేది మనస్తత్వం మీద ఆధారపడి ఉంటుంది. జీవితానికి సంకల్పశక్తి చాలా అవసరం అని క్రిస్టోఫర్ రీవ్ జీవితాన్ని ఒక ఉదాహరణగా చెప్పారు.అలాగే ఆమె వివిధ కార్యకలాపాలను నిర్వహించారు. ప్రశాంతమైన మరియు విజయవంతమైన జీవితానికి ధ్యాన చిట్కాలను విద్యార్థులకు వివరించారు. అలాగే సిస్టర్ మాధురి మాట్లాడుతూ ప్రతికూల పరిస్థితులలో కూడా సానుకూల ధృవీకరణలను అర్థం చేసుకోవడానికి మనలో దాగి ఉన్న సామర్థ్యాన్ని ఎలా ఉపయో గించాలో ఆమె విద్యార్థులకు వివరించారు.సిస్టర్ మంజూష మాట్లాడుతూ ఎప్పుడూ సానుకూలంగా, ఉద్వేగభరితంగా ఉండాలని, ఆశలు వదులుకోవద్దని, జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని సాధించాలని ఆమె విద్యార్థులకు సూచించారు . ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ్ రావు,ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి, ప్రథమ సంవత్సరం విభాగాధిపతి డాక్టర్ కె. శ్రీలత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముళ్ళపూడి సుభద్ర దేవికి ఉత్తమ సేవా సత్కారం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఈ ఏడాది వాకర్స్ క్లబ్ ద్వారా విశేష సేవలు అందించిన డిప్యూటీ గవర్నర్ ముళ్ళపూడి సుభద్ర దేవికి ఉత్తమ సేవా సత్కారం లభించింది. ఈ మేరకు బుధవారం సుభద్ర దేవి విడుదల చేసిన ప్రకటనలో తాను ఈ ఏడాది ఇంటర్నేషనల్ క్లబ్ సూచనల ప్రకారం కార్మిక దినోత్సవం రోజున రిక్షా కార్మికులకు దుస్తులు, నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం, మహిళా దినోత్సవం, డాక్టర్స్ డే, ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఉపాధ్యాయులకు సత్కరించడం తదితర సామాజిక కార్యక్రమాలను నిర్వహించినందుకు గాను తనకు ఈ సత్కారం లభించిందన్నారు. మంగళవారం శ్రీకాకుళం పట్టణంలో గల జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన క్లబ్ ఇంటర్నేషనల్ రీజినల్ కాన్ఫరెన్స్ లో తనకు క్లబ్ గవర్నర్ కర్రోతు సత్యం తదితరలు ఘనంగా సత్కరించారని సుభద్రా దేవి తెలిపారు. ఈ స్ఫూర్తితో ఈ ఏడాది వనిత వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని పేర్కొన్నారు.

ఆంగ్ల పుస్తక రచయిత జయకృష్ణ కి ఉత్తమ ఉపాధ్యాయుడిగా గురుస్పందన పురస్కారం

విశాలాంధ్ర-వంగర : ఆంగ్ల పుస్తక రచియిత జయకృష్ణ కు ఆంధ్రా యూనివర్సిటీ లో సోమవారం జరిగిన స్పందన ఇదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన గురు స్పందన పురస్కారం అవార్డును అంద జేసారు. ఈ కార్యక్రమంలో వంగర మండలం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ లో పనిచేస్తున్న ఇంగ్లీష్ ఉపాధ్యాయులు సూర జయకృష్ణ కు గురు స్పందన పురస్కారం సంస్థ చైర్మన్ శామ్యూల్ రెడ్డి అందజేశారు. జయక్రిష్ణ ఆంగ్ల విద్య, సామాజిక సేవా రంగం లో విశేష సేవలు అందిస్తున్నందుకు ఈ పురస్కారం లభించిందని ఉపాధ్యాయులు తెలియజేశారు. సమాజం లో విద్యార్థులను తీర్చి దిద్దడం లో ఉపాధ్యాయల పాత్ర చాలా కీలకమని వంగర హెడ్ మాస్టర్ ముద్దాడ రమణమ్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యయులు ముద్దాడ రమణమ్మ సిబ్బంది పలువురు ప్రముఖులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

తప్పుడు దరఖాస్తులపై అప్రమత్తంగా ఉండాలి

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం: ఓటు నమోదు, తొలగింపు ప్రక్రియలో భాగంగా కొంతమంది తప్పుడు దరఖాస్తులు సమర్పించే అవకాశం ఉందని, అలాంటి వాటిపై అధికారులు, కింది స్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి. ఎస్ హెచ్చరించారు. రాజకీయ లేదా వ్యక్తిగత కారణాలతో కొంతమంది ఉద్దేశపూర్వకంగా వేరే వ్యక్తుల ఓట్లను తొలగించాలని దరఖాస్తులు సమర్పిస్తున్న సంఘటనలు ఇటీవల ఒక జిల్లాలో చోటు చేసుకున్నాయని గుర్తు చేశారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఇలాంటివి విజయనగరం జిల్లాలో చోటు చేసుకోకుండా అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.డి. అనిత, విజయనగరం ఆర్డీవో ఎం. సూర్యకళ, ప్రత్యేక ఉప కలెక్టర్లు సుదర్శన్ దొర, వెంకటేశ్వరరావు, పద్మలత, ఎఫ్.ఎస్.వో. నూకరాజు, ఇతర రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి నోచుకోని పారాది వంతెన

ప్రయాణికులకు, పోలీసులకు తప్పని పాట్లు : లోక్‌సత్తా

విశాలాంధ్ర-బొబ్బిలి: మండలంలోని పారాది గ్రామంలో వేగావతి నదిపై వున్న వంతెన శిథిలావస్థకు చేరి యేళ్ళు గడుస్తున్నా కొత్త వంతెన నిర్మాణానికి పాలకులు, అధికారులు చొరవ చూపక పోవడం వలన నిన్న వంతెన కుంగి పోయింది. ఇది పూర్తిగా పాలకుల, రహదారులు భవనాల శాఖ అధికారుల నిర్లక్ష్యమే అని లోక్ సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకుల దామోదర రావు అన్నారు. ఆ విలేకరులతో మాట్లాడారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే ఈ వంతెన నిర్మాణ పనులు ప్రారంభం కావాల్సింది కానీ కాలేదు. ప్రస్తుతం అధికారంలో ఉన్న వైయస్సార్ కాంగ్రెసు పార్టీ హయాంలో ఈ వంతెన నిర్మాణానికి పది కోట్ల రూపాయలు మంజూరు అయి, గుత్తేదారు పనులు దక్కించుకొని రెండేళ్లు దాటింది, ఐనా కూడా ఇంతవరకు వంతెన నిర్మాణ పనులు ప్రారంభించ లేదంటే మన పాలకులకి, అధికారులకి ప్రజా సమస్యలపై ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతోంది. ఈ వంతెనపై రోజూ వేలాది వాహనాలు వెళుతూ వుంటాని, వంతెన ఇరుకుగా వుండటం వలన ట్రాఫిక్ జామ్ అయి నిత్యం ప్రయా ణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. పోలీసులు కూడా చాలా శ్రమపడుతున్నారని. వర్షం పడు తున్న కూడా వారు అక్కడ ట్రాఫిక్ జామ్ కాకుండా విధులు నిర్వహిస్తున్నారు. ఇంత మంది ఇన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్నా పాలకులకి సంబంధిత శాఖ , అధికారులకి కనీస చలనం లేకపోవడం దారుణంగా ఉందని అన్నారు.వంతెన కుంగిన తరువాత ఇప్పుడు వంతెన మీద వాహనాల రాక పోకలు ఆపి దారి మళ్లించడం వల్ల ప్రజలకు చాలా సమయం వృథా, పట్టణంలో ఇంకా ట్రాఫిక్ సమస్యలు యెక్కువ అయి, పోలీసులకి పని భారం పెరుగుతుందని. ఇది ఎంత వరకు సమంజసం మనం ఒక్క సారి ఆలోచించాలి. అధికార పార్టీ వారికి వున్నది ఇంకా ఐదు నెలల సమయం మాత్రమే, వున్న తక్కువ సమయంలోనైనా ఈ వంతెన నిర్మాణ పనులు ప్రారంభించి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మండలం భోజరాజపురం వంతెన నిర్మాణ పనులు సగంలో ఆగిపోయాని, ఆ వంతెన నిర్మాణ పనులు పూర్తి చెయ్యాలని, అలాగే గొల్లాది-కొత్త పెంట గ్రామాల మధ్య వంతెన నిర్మాణం కూడా చెయ్యాలని అది ఇరవై గ్రామాల కల. మూడు వంతెనలు కూడా వేగావతి నదిపై నిర్మించవలసినవే. ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్నప్పనాయుడుప్రజల ఇబ్బందులు అర్థంచేసుకొని వంతెన పూర్తిచేయాలని ఇబ్బందులను తీర్చాలని కోరారు.

ప్రజల ఆరోగ్యం పట్ల సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ అభినందనీయం : కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చూపుతున్న శ్రద్ధ అభినందనీయమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. దేశంలో తొలిసారిగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేస్తున్నామని తెలిపారు. ఏర్పాటు చేస్తున్న ఆరోగ్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.బుధవారం నగరంలోని పూల్ బాగ్ ప్రాంతంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. 1,2,3,4,5 నెంబర్ సచివాలయాల పరిధిలో ప్రజలు వైద్య శిబిరానికి చేరుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకున్నారు. అవసరమైన వారికి వైద్య పరీక్షలు ఉచితంగా అందజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య సేవలపై ఆరా తీశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఉద్దేశించి ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఇందులో భాగమైన వైద్యానికి సంబంధించి ఇప్పటికే అనేక రకాల సంస్కరణలను తీసుకొచ్చారన్నారు. నగరంలో ఏడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రికి ఉన్న చిత్తశుద్ధి రుజువు చేస్తుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఇప్పటికే ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. రెండవ డివిజన్ కార్పొరేటర్ బందారు ఆనందరావు మాట్లాడుతూ 15వ తేదీ వరకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచిత వైద్య చికిత్సలు, వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. నేత్ర పరీక్షలను నిర్వహించి కళ్ళజోడులను కూడా ఉచితంగానే అందించనున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలు ప్రభుత్వం వద్ద నమోదు కావడం వల్ల భవిష్యత్తులో ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. అలాగే ప్రజల మౌలిక సదుపాయాలు కల్పనకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి కృషి చేస్తున్నారన్నారు. ప్రజలకు మెరుగైన పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజలందరూ మరోసారి ఆశీస్సులు అందించాలని కోరారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, భద్రతకు వైద్య శిబిరాలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేస్తూ శస్త్ర చికిత్సలు చేయడానికి కూడా అవకాశం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయా యాదవ్,కమీషనర్ ఆర్. శ్రీ రాముల నాయుడు,సహాయ కమిషనర్ ప్రసాదరావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు మారోజు శ్రీనివాసరావు, వజ్రపు సత్య గౌరీ, ప్రజారోగ్య అధికారి డా. కొండపల్లి సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు కోసం ఎంతటి పోరాటాలకైనా సిద్ధం

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కోసం ఎంతటి పోరాటాలకైనా సిద్ధమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ ప్రకటిం చారు. చంద్రబాబు, పార్టీ నేతల అక్రమ అరెస్టును నిరసిస్తూ శృంగవరపుకోటలోని ఆకుల డిపోలి వద్ద తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ ఆధ్వర్యంలో నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు, మహిళామణులతో కలిసి రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు. అనంతరం గొంప క్రిష్ణ మాట్లాడుతూ మా అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ శృంగవరపుకోటలో అలుపెరగని పోరాటం చేయడం జరుగుతోందని, మా నాయకుడు కోసం నిర్విరామంగా రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నా మన్నారు. రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం ఎంతో అవసరమని, చంద్రబాబు క్షేమంగా ఉండాలని అనేక ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టామని తెలిపారు. తెదేపా దీక్షలకు వివిధ వర్గాల ప్రజలు, పలు పార్టీల నాయకులు సంఘీభావం తెలుపుతున్నారన్నారు. ఈ రిలే నిరాహారదీక్షలో సీనియర్ నాయకులు లగుడు రవికుమార్, గొంప వెంకటరావు, గొరపల్లి రాము, రాయవరపు చంద్రశేఖర్, రెడ్డి పైడిబాబు, బందారు పెదబాబు, జుత్తాడ రామసత్యం, గుమ్మడి వాణి భారతి, ఇప్పాక త్రివేణి, శృంగవరపుకోట నియోజకవర్గంలో ఉన్న రాష్ట్ర స్థాయి, టీడీపీ విశాఖ పార్లమెంటరీ, నియోజకవర్గ పరిధిలో ఉన్న టీడీపి నాయకులు, ఐదు మండలాల మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మరియు వివిధ హోదాల్లో గల మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, తెలుగుయువత, తెలుగుమహిళా, తెలుగురైతు, క్లస్టర్, యూనిట్ ఇంఛార్జ్లు, బూత్ కోఆర్డినేటర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, వివిధ హోదాల్లో ఉన్న అనుబంధ నాయకులు, టీడీపీ అభిమానులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

నాలుగేళ్ళ వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం

- రిలే నిరసనదీక్షలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

శృంగవరపుకోట: నాలుగేళ్ళ వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ కోళ్ల లలితకుమారి ఆరోపించారు. ఎస్.కోట పుణ్యగిరి రోడ్డులో 22వ రోజున బుధవారం టీడీపీ తెలుగు మహిళలు, నాయకులతో కలిసి నిరసన దీక్షలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల కూర్చున్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్ఛార్జి కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను వేడుకొని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి నాలుగేళ్లల్లో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. ఈ నాలుగేళ్లలో సంక్షేమాన్ని, అభివృద్ధిని పక్కన పెట్టేసి, అక్రమ కేసులు తప్పా వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఎద్దేవాచేశారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ప్రతి ఒక్కరూ భావిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్షం హోదా కూడా రాకుండా చేయాల్సిన బాధ్యత ప్రతి ఒకరిపై ఉందని పిలుపునిచ్చారు. న్యాయం చంద్రబాబు వైపే ఉందని మా అధినేత కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. కాగా నిరసన దీక్షలో పాల్గొన్న వారంతా వైకాపా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా సైకో పోవాలి... సైకిల్ రావాలి... అంటూ నినాదాలు చేశారు. ఈ సామూహిక రిలే నిరాహార దీక్షలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, శృంగవరపుకోట నియోజకవర్గ పరిధిలో రాష్ట్ర స్థాయి నుండి గ్రామ, వార్డు స్థాయి వరకూ గల వివిధ హోదాల్లో ఉన్న అనుబంధ కమిటీ నాయకులు, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

పురుగు మందుతాగి వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర-రామభద్రపురం : పురుగుల మందు సేవించి ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడని స్థానిక ఎస్సై సురేంద్ర నాయుడు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం ఈ నెల 2వ తేదీన మండల కేంద్రము శ్రీ రామనగర్ కాలనీకి చెందిన ఏనుగు తరల చిన్నారావు 48సం అతని ఇంటి వద్ద పురుగుల మందు సేవించాడని తెలిపారు. బంధువులు సహాయంతో బాడింగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు అక్కడ ప్రాథమిక చికిత్స జరిపి మరింత మెరుగైన వైద్యం కొరకు విజయనగరం కేంద్ర ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ 4వ తేదీన మృతి చెందాడని తెలిపారు. భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని అన్నారు. మృతుడుకు ఇద్దరు పిల్లలు కలరు. అప్పుల బాధ కాలనీకి పురుగులు మందు చేపించాడని భార్య తెలిపిందని అన్నారు. శవ పంచామ జరిపి మృతదేహాన్ని బంధువులకు అప్పగించామని అన్నారు.

మాజీ సర్పంచ్ చంద్రమ్మకు కోళ్ల నివాళులు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని రామస్వామిపేట మాజీ సర్పంచ్, టీడీపీ సీనియర్ నాయకుడు, గొలగాని కృష్ణమూర్తి భార్య దివంగత మాజీ సర్పంచ్ గొలగాని చంద్రమ్మ పెద్దకర్మలో పాల్గొన్న ఎస్ కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి బుధవారం నివాళులర్పించారు.ఆమె భర్త కృష్ణమూర్తిని పరామర్శించి ఓదార్చారు. అలాగే జిల్లాపరిషత్ మాజీ ఛైర్పర్సన్ శోభా స్వాతిరాణి,ఎస్ కోట మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి దేవి తదితరులు కూడా చంద్రమ్మకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

వాలంటరీ కి సలాం చేసిన వృద్ధులు

విశాలాంధ్ర- ఎటపాక : ఎటపాక మండలం నెల్లిపాక గ్రామానికి చెందిన ఇద్దరు వృద్ధులు గత కొంతకాలంగా అనారోగ్యంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో ఉండగా ఈనెల వచ్చిన వృద్ధాప్య పెన్షన్ నెల్లిపాక మూడవ వార్డు వాలంటరీ కట్టం. సరోజిని బుధవారం ఉదయం నెల్లిపాక గ్రామం నుంచి బయలుదేరి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మందా.పెద్ద వెంకయ్య,భార్య భద్రమ్మలకు వృద్ధాప్య పెన్షన్ అందజేశారు, అందుకున్న పెన్షన్ దారులు వాలంటరీ సలాం చేశారని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ఎంత దూరంలో ఉన్న చేరుతున్నాయని దానికి కృతజ్ఞతగా వృద్ధులు ఉంటామని అన్నారు, నెల్లిపాక గ్రామానికి సంబంధించిన వృద్ధాప్య పెన్షన్ విషయంలో ఎంపీటీసీ భూరం.అంజలి చొరవ తీసుకొని వాలంటరీ ద్వారా వారికి అందజేశారు, ఎల్లిపాక ఎంపీటీసీ బోరం అంజలి, మూడో వార్డు మెంబర్ అయినటువంటి కట్టం. సరోజినీకి వాళ్ళ కుటుంబ సభ్యుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రతీ ఒక్కరికీ ఇంటి వద్దకే జెఎఎస్ : డీఐఓ

విశాలాంధ్ర-బెలగాం: ప్రతీ ఒక్కరికీ ఇంటి వద్దనే జగనన్న ఆరోగ్య సురక్ష (జెఎఎస్) ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ఆరోగ్య పర్యవేక్షణ చేయడం ద్వారా ప్రజలకు మరింత ఆరోగ్య భద్రత కలుగుతుందని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. ఈ మేరకు ఆయన సీతానగరం మండలం నిడగల్లు గ్రామంలో జెఎఎస్ కార్యక్రమాన్ని ఎంపిడిఒ కృష్ణమహేష్ రెడ్డి, జెఎఎస్ నోడల్ అధికారి డాక్టర్ ఎం. వినోద్ కుమార్ లతో కలిసి బుధవారం తనిఖీ చేశారు. రిజిస్ట్రేషన్ కౌంటర్, స్పాట్ సర్వే విభాగం, వైద్యులు తనిఖీ విభాగం, ల్యాబ్ పరీక్షలు, ఫార్మసీ కౌంటర్లను పరిశీలించారు. నిర్దేశించిన మార్గ దర్శకాలు ద్వారా అక్కడ ప్రజలకు వైద్య సేవలు ఒక క్రమపద్ధతిలో ఏ మేరకు అందుతున్నవీ పరిశీలించారు. నిర్వహించిన పరీక్షలు, నమోదు చేసిన రోగుల వివరాలపై సిబ్బందిని ఆరా తీశారు. ఆరోగ్యశ్రీ యాప్ ను అందరికీ డౌన్లోడ్ చేయించి ప్రయోజనాలను వివరించాలన్నారు. అక్కడ ప్రజలతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. కంటి వైద్య శిబిరంలో ఎంతమందికి తనిఖీలు జరిపారు, కళ్లజోళ్ల వివరాలపై ఆరా తీశారు. అంగన్వాడీ స్టాల్స్ ను పరిశీలించి అక్కడ ఏర్పాటు చేసిన పౌష్టికాహారం గురించి ఎంత మంది గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించారని అడిగారు. ఆరోగ్యశ్రీ ద్వారా రిఫర్ చేయబడిన రోగులను పర్యవేక్షణ చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాయిపల్లి ఆరుద్ర, వైస్ ఎంపిపి తోడబండి సూర్యనారాయణ, వైద్యాధికారి డాక్టర్ రాధాకాంత్, ఎ ఎంఎల్ఎన్ ప్రసాద్, తదితర్లు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజల నుండి సంపూర్ణ మద్దతు లభించే విధంగా విస్తృత ప్రచారం చేపట్టాలని గ్రామ కన్వీనర్లకు, గృహ సారథలకు, పార్టీ శ్రేణులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి దిశా నిర్దేశం చేశారు. బుధవారం సాయంత్రం గుంకులం గ్రామంలో ఎందుకు ఆంధ్రకు జగనే కావాలి అనే కార్యాచరణ పై జరిగిన విస్తృత సాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 11వ తేదీ నుండి నవంబర్ 11వ తేదీ వరకు ఇంటింటి ప్రచారాన్ని చేపట్టాలని పార్టీ శ్రేణులను ఉద్యుక్తులను చేశారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి అవినీతి రహితంగా ప్రతి ఒక్కరికి సంక్షేమం అందే విధంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదర్శవంతంగా పాలన సాగిస్తున్నారని కొనియాడారు. మండల పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, గృహ సారథులు, వాలంటీర్లు, గ్రామ కన్వీనర్లు సమన్వయంతో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించాలన్నారు. ప్రభుత్వ పథకాలను, జగన్మోహన్ రెడ్డి పాలనా తీరుపై సంపూర్ణమైన విశ్వాసం ప్రజల్లో కలిగే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఇందుకోసం పార్టీ రూపొందించిన కార్యాచరణ ప్రకారం విధి విధానాలను అమలు చేయాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో మళ్ళీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసే వరకు పార్టీ శ్రేణులు కార్యోన్ముఖులు కావాలని పిలుపునిచ్చారు. నీతివంతుడని చెప్పుకునే చంద్రబాబు చేసినవన్నీ అవినీతి ఘటనలేనని సోధాహరణగా వివరించారు. ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించిన సమయంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న చంద్రబాబు తర్వాత దేహి అంటూ ఎన్టీఆర్ చెంతను చేరి చివరకు తెలుగుదేశం పార్టీని హస్తగతం చేసుకున్న విషయాన్ని ప్రజలు మర్చిపోరని అన్నారు. బాబు అవినీతి చర్యల వల్లనే అరెస్టయ్యారని, ఈ విషయంలో కక్ష సాధింపు చర్యలు ఏమీ లేవని అన్నారు. ఎంపీపీ మామిడి అప్పలనాయుడు మాట్లాడుతూ నవరత్నాల రూపంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అవసరమైన అన్ని సంక్షేమ కార్యక్రమాలను అందిస్తున్నారన్నారు. ఆరోగ్య ప్రదాతగా ప్రతి ఒక్కరి యోగా క్షేమాలను తెలుసుకునేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమం ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నారని అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు నడిపేన శ్రీనివాస రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనాపగ్గాలు చేపట్టిన తర్వాత ప్రతి ఒక్కరి ఇబ్బందులను తొలగించే విధంగా సువరిపాలన అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కెల్ల శ్రీనివాసరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కెల్ల త్రినాధరావు, వివిధ గ్రామాల సర్పంచులు, మండల స్థాయి నాయకులు, గ్రామ కన్వీనర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

చిరు ధాన్యాలు ప్రాసెసింగ్ యూనిట్లకు శంఖుస్థాపన చేసిన సీఎం

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లాలో రెండు చిరు ధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్లకు రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం వర్చువల్ విధానంలో శంఖుస్థాపన చేశారు. రెండు చిరు ధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్లకు పార్వతీపురం మండలం చందలంగి, పాలకొండ మండలం అట్టలిలో 50 సెంట్ల చొప్పున భూమి కేటాయించారు. ఒక్కొక్క యూనిట్ విలువ రూ.4.65 కోట్లు. జిల్లాలో రూ. 9.30 కోట్ల విలువైన యూనిట్లు ఏర్పాటు కానున్నాయి. ఒక్కో యూనిట్ లో దాదాపు రెండు వందల మందికి నేరుగా ఉపాధి అవకాశాలు ఉన్నాయి. నెల్లూరుకు చెందిన అజయ్ బాబు ఇండస్ట్రీస్ మిల్లెట్ యూనిట్లను నెలకొల్పనున్నారు. రైతులందరికీ మంచి లాభాలు వచ్చే విధంగా చిరు ధాన్యాలను యూనిట్లు కొనుగోలు చేస్తాయి. మిల్లెట్ పౌడర్, మిల్లెట్ మాల్ట్, మిల్లెట్ ముద్దలు, మిల్లెట్ బిస్కెట్స్, మిల్లెట్ జావా, మిల్లెట్ ఇడ్లీ, మిల్లెట్ దోసలు వేసే పౌడర్ తదితర విధాలుగా ఉపయోగించే ఉత్పాదకాలను తయారు చెయ్యటానికి అనువైన పదార్థాన్ని ఇక్కడ తయారు చేస్తారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో చిరు ధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్లు రావడం ముదావహమన్నారు. జిల్లాలో చోడి పంటను 3,116 ఎకరాల్లో 2,713 మంది రైతులు పండిస్తున్నారని, కొర్ర పంటను 375 ఎకరాల్లో 391 మంది రైతులు, సామ పంటను 551 ఎకరాల్లో 371 మంది రైతులు, జొన్న పంటను 241 ఎకరాల్లో 113 మంది రైతులు, గంటెలు పంటను 86 ఎకరాల్లో 52 మంది రైతులు వెరసి 4,269 ఎకరాల్లో 3,640 మంది రైతులు పండిస్తున్నారని చెప్పారు. సాలూరు మండలంలో అత్యధికంగా 2,092 ఎకరాలలో, పాచిపెంట మండలంలో 1,358 ఎకరాలలో, గుమ్మలక్ష్మీపురం మండలంలో 369 ఎకరాల్లో, కురుపాం మండలంలో 50 ఎకరాల్లో, కొమరాడ మండలంలో 273 ఎకరాల్లో, పార్వతీపురం మండలంలో 44 ఎకరాల్లో, సీతంపేట మండలంలో 83 ఎకరాల్లో సాగు అవుతుందన్నారు. అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్సరంలో భాగంగా రైతులను ప్రోత్సహిస్తు న్నామని, అధిక దిగుబడులు ఇచ్చే విత్తనాలు ఇస్తున్నామని, చిరు ధాన్యాల ప్రాధాన్యత తెలియజేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా స్థానికంగా యూనిట్ల శిలా ఫలకాలను జిల్లా కలెక్టర్ లాంఛనంగా ఆవిష్కరించారు. వర్చువల్ విధానంలో జరిగిన కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా ఫుడ్ ప్రాసెసింగ్ కార్యనిర్వాహక అధికారి కె.సత్యనారాయణ రెడ్డి, గిరివెలుగు ఎపిడి వై. సత్యంనాయుడు, రెండు గ్రామాల సర్పంచ్ లు, చిరు ధాన్యాలను పండించే రైతులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాకు దూరంగా ఉండండి ఎస్సై రమేష్

విశాలాంధ్ర - తెర్లాం : విద్యర్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, విద్యపై దృష్టి పెట్టి క్రమశిక్షణతో కూడిన జీవితాన్నే అలవాటు చేసుకోవాలని స్థానిక ఎస్సై ఆర్ రమేష్ తెలిపారు. బుధవారం నెమలాం జిల్లా పరిషత్తు హైస్కూల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సైబర్ మోసాలు, సోషల్ మీడియా వలన కలిగే అనర్థాల పట్ల ఆయన అవగాహన కల్పించారు. అలాగే అపరిచిత వ్యక్తులు, సైబర్ మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. విద్యార్థులు తమ చదువులు పట్ల శ్రద్ధ పెట్టాలని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాధనకు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు శ్రీనివాసరావు, సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

22వ రోజుకు చేరిన టిడిపి నిరాహార దీక్షలు



విశాలాంధ్ర - గజపతినగరం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా బుధవారం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టారు అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్ర బాబుకు న్యాయం జరిగే వరకూ ఈ పోరాటం ఆగదని అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు మిత్తి రెడ్డి ఈశ్వరరావు విన్నింటి లక్ష్మనాయుడు మజ్జి గోవింద తదితరులు పాల్గొన్నారు.

రైలు నుండి జారిపడి వృద్ధుడు మృతి

విశాలాంధ్ర - బెలగాం : రైలు నుండి జారిపడి వృద్ధుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పార్వతీపురం రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపురం (బెలగాం) రైల్వే స్టేషన్ ఒకటవ నెంబర్ ప్లాట్ ఫాం చివరిలో బుధవారం ఉదయం గుర్తు తెలియని మృతదేహాన్ని గుర్తించినట్లు పార్వతీపురం రైల్వే పోలీసులు తెలిపారు. ప్రమాదవశాత్తు రైలు నుండి జారిపడి మరణించి ఉండవచ్చని భావిస్తున్నారు. మృతుని వయస్సు 60సంవత్సరాలు ఉండవచ్చని, శరీరంపై నలుపు రంగు నిక్కరు, తెలుపు రంగు పై నీలం రంగు గడుల చొక్కా ధరించాడని, తెలుపు రంగు గెడ్డం ఉందని తెలిపారు.

సిఎస్ఏ సౌజన్యంతో హరిత ఎఫ్పీఓ అద్భుత సేవలు

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - వేపాడ : సుస్థిరవ్యవసాయ కేంద్రం సౌజన్యంతో హరిత రైతు ఉత్పత్తి దారుల సంఘం అందిస్తున్న సేవలు చిరస్మర ణీయం. ఇటు రైతులకు అటు ప్రజల ఆరోగ్యానికి అవసరమైన వైద్య పరికరాలు అందిస్తూ మండలంలోని బొద్దాం కేంద్రంగా పనిచేస్తున్న సుస్థిర వ్యవసాయ కేంద్రం అద్భుత పనితీరు కనబరుస్తోంది. వివరాల్లోకి వెలితే మండలంలోని కొండగంగుబూడి శివారు ఎస్ కోట సీతారాంపురం ఏఎన్ ఎం సబ్ సెంటర్ కు రోగులకు వైద్య పరీక్షలు జరిపేందుకు గాను బుధవారం శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు చేతుల మీదుగా విలువైన ఆక్సిజెన్ సిలెండర్, ఆక్సీ మీటర్, థర్మా మీటర్ లను స్థానిక ఏఎన్ ఎం అప్పయ్యమ్మ అందజేశారు. సుస్థిర వ్యవసాయ కేంద్రం సౌజన్యంతో చక్కటి సేవలు అందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేయగా ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ జోనల్ ఇంచార్జి మెరవల సత్యనారాయణ, వైసీపీ నాయకులు ఆవుగడ్డ వెంకటరావు, హరిత ఎఫ్ పీఓ వర్రి సింహాద్రప్పుడుతదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ ఏ కో ఆర్డినేటర్ పీ వెంకటరావు, ఐబి కో ఆర్డినేటర్ జె పెంటయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - పాచిపెంట : మండలంలో గల పి.కోనవలసి గ్రామానికి చెందిన ఓల్లంకల రమణ అనే వ్యక్తి మంగళవారం సాయంత్రం ఇటుకల బట్టీ వద్ద జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు పాచిపెంట ఎస్సై కేసు నమోదు చేసి సంఘటన స్థలానికి వెళ్లి కుటుంబ సభ్యులు గ్రామస్తులు సమక్షంలో పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం రమణ మృదేహాన్ని సాలూరు సిహెచ్సి కి తరలించారు. పాచిపెంట ఎస్సై ఫక్రుద్దీన్ ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కృష్ణరాయపురంలో బిటి రోడ్డుకు శంకుస్థాపన

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని కృష్ణరాయపురం ప్రధాన ఆర్అండ్‌బి రోడ్డు నుండి గ్రామంలోని ప్రధాన వీధి వరకు బిటి రోడ్డు నిర్మాణానికి ఎంపిపి బలగ రవనమ్మ శ్రీరాములు నాయుడు, జెడ్పీటీసీ బాబ్జిలు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే జోగారావు ఆదేశాలతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 20లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణం చేయడం జరుగుతుందని సర్పంచ్ గునుపూరు అన్నంనా యుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోజెక్టు జేఈ శ్రీనివాసరావు, సుమిత్ర పురం, పెదంకలం సర్పంచులు శ్రీనివాసరావు, ఉమా, మాజీ సర్పంచ్ రెడ్డి అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో ఎమ్మెల్యే జోగారావు ఆశీస్సులతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులను చేస్తున్నట్లు సర్పంచి అన్నంనాయుడు చెప్పారు.

గజపతినగరం సచివాలయం 2లో ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - గజపతినగరం : గజపతినగరం సచివాలయం రెండు పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక జడ్పిటిసి గార తౌడులు ప్రారంభించారు ప్రజలు సద్వినియోగం చేసుకో వాలన్నారు రోగులను ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ సునీల్ డాక్టర్ సతీష్ రెడ్డి వైద్యాధికారులు డాక్టర్ సాయి కృష్ణ రెడ్డి డాక్టర్ సుష్మ లు పరీక్షించి మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరవ కొండమ్మ ఉప సర్పంచ్ కర్రి రాము నాయుడు ఎంపీడీవో కిషోర్ కుమార్ పంచాయతి ఈవో మంత్రి రమణ మరియు వైసీపీ నాయకులు బూడి వెంకటరావు బెల్లాన త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రత సామాజిక బాధ్యత

విశాలాంధ్ర - గజపతినగరం : రహదారి భద్రత సామాజిక బాధ్యతగా భావించాలని గజపతి నగరం ఎస్సై సిహెచ్ గంగరాజు అన్నారు జిల్లా ఎస్పీ ఎం దీపికా పాటిల్ ఆదేశాల మేరకు బుధవారం గజపతినగరంలోని నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద ఆటో డ్రైవర్లకు పలు అంశాలపై అవగాహన కల్పించారు ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు ఈ కార్యక్రమంలో పలువురు ఆటో సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు.

కేజీపూడిలో ఎమ్మెల్యే కడుబండికి గిరిజనుల సాదర స్వాగతం

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని కొండ గంగుబూడి పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం చురుగ్గా సాగింది. పంచాయతీలోని పాతూరు, శొంఠివానిపాలెం, చిట్టీవాని పాలెం, బంగారయ్యపేట తదితర గ్రామాల గిరిజనులు ఎమ్మెల్యేకు సాదరస్వాగతం పలికారు. మూడు జిల్లాల పంచాయతీరాజ్ జోనల్ ఇంచార్జి మెరపల సత్యనారాయణ కార్యక్రమాన్ని అన్నీతానై నడిపించగా స్థానిక వైసీపీ నాయకులు ఆవుగడ్డ వెంకటరావు, వర్రి కన్నబాబు, వర్రి సింహాద్రప్పడు, సర్పంచ్, ఎంపీటీసీలు అనుసరించారు. అలాగే పంచాయతీలోని దిబ్బపాలెం, ఎస్ కోట సీతారాంపురం తదితర గ్రామాల్లో కూడా ఎమ్మెల్యే ప్రతి ఇంటికి తిరిగి ముఖ్యమంత్రి వైయస్ జగన్ పంపించారని మిమ్మల్ని కలవమని, మీకు పథకాలు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకోమన్నారని చెబుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. అలాగే నా పేరు మీకు తెలుసా అంటూ ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిం చిన సీఎం జగన్మోహన్ రెడ్డిని అందరూ ఆశీర్వదించి వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని కోరగా అందరూ సానుకూలంగా స్పందించారు.

నేడు పాటూరు సచివాలయ భవనం ప్రారంభం

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని పాటూరు గ్రామంలో నిర్మించిన సచివాలయం నూతన భవనం ప్రారంబొత్సవం జరుప బడునని పాటూరు గ్రామ పార్టీ సీనియర్ నేత ద్వారపూడి గంగు నాయుడు తెలి పారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస రావు, శాసన మండలి సభ్యులు ఇందుకూరి రఘురాజుల చేతుల మీదుగా సచివాలయ భవనం, వెల్నెస్ సెంటర్ల ప్రారంభోత్సవం జరుగుతుందని ఈ కార్యక్రమానికి వివిధ హొదాలలో వున్న చైర్మన్ లు డైరెక్టర్ లు ఎంపీపీ,జడ్పీటీసీలు సర్పంచ్ లు ఎంపీటీసీలు ఇతర ముఖ్య నాయకులు హజరు కావాలని ద్వారపూడి గంగునాయుడు కోరారు.

ఇసుక ట్రాక్టర్‌పై కేసు నమోదు

విశాలాంధ్ర - సీతానగరం : మండల కేంద్రంలోని శివాలయందగ్గర అక్రమంగా ఎటువంటి ఇసుక అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తీసుకొని వెళ్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నీలకంఠం తెలిపారు. ఇటీవల సువర్ణముఖి నది నుండి ఇసుక అక్రమంగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా, ప్రభుత్వానికి ఎటువంటి చలనాలు కట్టకుండా, అనుమతులులేని రేవులనుండి వెళ్తున్నందున దృష్టి సారించామని ఎస్ఐ తెలిపారు.

16 నుండి ఇవిఎంల మొదటి దశ తనిఖీలు

విశాలాంధ్ర - పార్వతీపురం/బెలగాం : ఇవిఎంల మొదటి దశ తనిఖీలు ఈ నెల 16వ తేదీ నుండి ప్రారంభం అవుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు పునశ్చరణ, ఇతర ఎన్నికల సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బేలట్ యూనిట్ 3,250, కంట్రోల్ యూనిట్లు 2,560, వివిపాట్ లు 3,170 కేటాయించారని అందులో ఒక వివిపాట్ మినహా మిగిలినవి జిల్లాకు చేరాయని చెప్పారు. వీటి మొదటి దశ తనిఖీలు ఈ నెల 16వ తేదీ నుండి ప్రారంభం అవుతుందని, తనిఖీలు ప్రతి రోజూ ఉదయం 8.30 గంటలకు ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. ఆయా రోజులలో పార్టీల ప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు. ఈ నెల 27న సమీకృత ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ జరుగుతుందని వివరించారు. అక్టోబరు 27వ తేదీ నుండి డిసెంబరు 9వ తేదీ వరకు క్లైమ్స్, అభ్యంతరాలు స్వీకరణ జరుగుతుందని, డిసెంబరు 26వ తేదీ నాటికి వాటిని పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో కొత్తగా ఏడు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు ఎన్నికల కమిషన్ కు ప్రతిపాదనలు సమర్పించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 1,024 పోలింగ్ కేంద్రాలు ఉండగా, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమర్పించిన దరఖాస్తులు, ఎన్నికల అధికారుల ప్రతిపాదనలు మేరకు కొత్తగా ఏడు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించామన్నారు. 26 పోలింగ్ కేంద్రాల లొకేషన్ మార్పుకు, 32 పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పుకు కూడా ప్రతిపాదనలు సమర్పించామని తెలిపారు. జిల్లాలో ఏప్రిల్ 15వ తేదీ నుండి అక్టోబరు 3వ తేదీ వరకు 18,088 ఓట్లు చేర్చడం జరిగిందని, 20,236 ఓట్లు తొలగించడం జరిగిందని, 63,965 ఓటర్ల వివరాల్లో మార్పులు చేర్పులు చేయడం జరిగిందని వివరించారు. ఫారం - 6 క్రింద 20,027 దరఖాస్తులు అందగా 473 దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందని, 18,088 మందిని ఓటరు జాబితాలో చేర్చడం జరిగిందని, 1,191 పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. ఫారం - 7 క్రింద 24,031 దరఖాస్తులు అందగా 1,380 దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందని, 20,236 మందిని ఓటరు జాబితాలో చేర్చడం జరిగిందని, 1,664 పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. ఫారం - 8 క్రింద 73,343 దరఖాస్తులు అందగా 814 దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందని, 63,965 మందిని ఓటరు జాబితాలో చేర్చడం జరిగిందని, 4,738 పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, హెచ్ సెక్షన్ సూపరెండెంట్ డి. రవికుమార్, భారతీయ జనతా పార్టీ ప్రతినిధి పారిశర్ల అప్పారావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి జాగాన భాస్కరరావు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి బిడి చంద్రమౌళి, బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి తామరకండి వెంకటరమణ, సిపిఎం పార్టీ ప్రతినిధి రెడ్డి వేణు, వైఎస్ఆర్ పార్టీ ప్రతినిధి సిహెచ్ సంతోష్ కుమార్, లోక్ సత్తా పార్టీ ప్రతినిధి కొత్తకోట పాపారావు, జనసేన పార్టీ ప్రతినిధి పైల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టు ఖండిస్తూ ధర్నా

విశాలాంధ్ర - సీతంపేట : పాలకొండ నియోజకవర్గ ఇంచార్జ్ నిమ్మక జయక్రిష్ణ, సీతంపేట మండల నాయుకులు ఆధ్వర్యంలో 26వ రోజు కొనసాగుతున్న బాబుతో నేను రిలే నిరాహార దీక్షలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేయడంతో పాలకొండ నియోజకవర్గం లో బాబుతో నేను నిరాహార దీక్షలు చేయడం జరుగుతుంది. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని ఎటువంటి అవినీతి మరకలేని నాయకుడిపై కేసులు బనాయించి, రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారంటూ పాలకొండ నియోజకవర్గం ఇంచార్జ్ నిమ్మక జయక్రిష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కర్నెన అప్పలనాయుడు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి బిడ్డిక చంద్రరావు,సీతంపేట మండల పార్టీ అధ్యక్షులు సవర తోట మొఖలింగం, బి సి సెల్ అధ్యక్షులు ఆర్ రంగనాథం, క్లస్టర్ ఇంచార్జ్ నిమ్మక చంద్రశేఖర్, ఐటీడీపి కోఆర్డినేటర్ హిమరక పవన్, ఎస్‌సి సెల్ అధ్యక్షులు గంట సుధ, మండంగి ప్రకాశం, గేదెల కాంతారావు, సర్పంచ్ బిడ్డిక నిలయ్య, బిడ్డిక స్వామీనాయుడు,సవర సోడంగి, పాలక రాజాబాబు, ఎంపీటీసీ సువర్ణ, ఎంపీటీసీ పాలక శశికళ, ఆరిక వరలక్ష్మి, తుండక జ్యోతి,యూనిట్ ఇంచార్జ్ ప్రవీణ్ సాయి, బిడ్డిక భరత్‌రాజు, కుండంగి మురళి, మరియు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, నాయుకులు పాల్గొన్నారు.

గ్రామ సభలో పలు సమస్యలు చర్చ



విశాలాంధ్ర - భోగాపురం : భోగాపురం పంచాయితీ కార్యాలయంలో బుధవారం సర్పంచ్ ఊడికల అప్పయ్యమ్మ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఎన్నడు లేని విధంగా జనసేన నాయకులు, గ్రామ ప్రజలు హాజరయ్యి గ్రామంలో సమస్యలపై సభలో చర్చించారు. పంచాయితీకార్యదర్శి రామకృష్ణ నాయుడు ప్రారంభించిన ఈ సభలో ముఖ్యంగా గ్రామములో రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయని వాటిని బాగు చేయాలన్నారు. అలాగే భట్టి కాలువ వల్ల ప్రమాదం పొంచి ఉందని రిటర్నింగ్ వాలు నిర్మించాలని గ్రామసభ దృష్టికి తీసుకువెళ్లారు. ఇప్పటివరకు గ్రామంలో ప్రారంభించిన భూముల రి సర్వే ఎందుకు ఆపారని ప్రశ్నించారు. ఇప్పటివరకు చేపట్టిన రీ సర్వే అస్తవ్యస్తంగా ఉందని, ఇకపై జరిగే ఈ సర్వే సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. స్మశానవాటికలను త్వరగా పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ, విద్యుత్ తో పాటు పలు సమస్యలు గ్రామాన్ని వెంటాడుతున్నాయని వాటి పరిష్కారం దిశగా పంచాయతీ పెద్దలు, అధికారులు దృష్టి సారించాలని కోరారు. గ్రామంలో అందరికీ లబ్ధి చేకూరే పనులు గుర్తించి పంచాయతీకి ప్రతి ఏటా వస్తున్న నిధులును ఖర్చు చేయాలని సభ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ ముఖ్య రహదారిలో నిరంతరం ట్రాఫిక్ సమస్యలు వెంటాడుతున్నాయని శాశ్వత పరిష్కారం చూపించాలని కోరారు. టిడిపి ప్రభుత్వంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలను ఇప్పటివరకు లబ్ధిదారులకు అందించలేదని ఇళ్ల పట్టాలు త్వరగా అందించాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఉప సర్పంచ్ కొమ్మూరు సుభూషణ రావు, పడాల శ్రీనివాసరావు, పడాల భాను ప్రకాష్, ఉదయ బాబు, సుందర హరీష్, అడపా ప్రసాదు, ఇమ్మిడి శెట్టి ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం ఇవ్వకుండా చెట్లు ఎలా తొలగిస్తారు

అధికారుల తీరుని తప్పు పట్టిన భీశెట్టి బాబ్జి

విశాలాంధ్ర - భోగాపురం : భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంఅ అనుసంధాన రహదారి కోసమని సేకరించిన భూముల కి నష్టపరిహారం రైతులకు చెల్లించకుండా రైతుల భూముల్లోకి అధికారులు చొరబడి రైతులను భయభ్రాంతులకు గురిచేసి చెట్టులు నరకడం సరికాదని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు బుధవారం భోగాపురం మండలంలోని బైరెడ్డి పాలెం, గుడెపువలస,ఏ. రావివలస గ్రామాల్లోని పర్యటించి రైతులతో అనంతరం సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ మూడు గ్రామాల్లో 110 మంది రైతుల భూములకు సుమారు 40 ఎకరాలకు రావాల్సిన 22 కోట్ల రూపాయలు రైతులకు ఇవ్వకుండానే రెవెన్యూ అధికారులు దౌర్జన్యం చెయ్యడం సరికాదని అన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం కోసం రైతులు పెద్ద మనసుతో 2,700 ఎకరాలు ఇచ్చారన్నారు. ప్రభుత్వం 2,203 ఎకరాల్లో 4,592,కోట్ల తో 36 నెలల్లోనే అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తి చేస్తుందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మే 3 వ తేదీన శంకుస్థాపనకు వచ్చినప్పుడు ప్రకటించారు. కానీ నేటికి ఐదు నెలలు గడిచినప్పటికీ అంతర్జాతీయ విమానాశ్రయం పనులు ప్రారంభం కాలేదని ఎద్దేవా చేశారు. జిల్లా యంత్రాంగం 110 మంది రైతులకు త్వరగా డబ్బులు చెల్లించి తమ కార్యకలాపాలను ప్రారంభించాలని, గతంలో మంత్రి బొత్స సత్యనారాయణ ఎకరాకు 84 లక్షలు ఇస్తామని చెప్పారు. కానీ రెవెన్యూ అధికారులు ప్రస్తుతం 52 లక్షలు ఇస్తామనడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. జిల్లా కలెక్టర్, ఆర్డీవో రైతుల తో సమావేశమై తగిన చర్యలు తీసుకోవాలని భీశెట్టి డిమాండ్ చేశారు,అనంతరం భీశెట్టి భోగాపురం తహసీల్దార్ బంగారాజు కి వివరాలతో కూడిన వినతిపత్రం అందజేశారు.

డిఎస్పీ నాగేశ్వర రావుకు ఘనంగా వీడ్కోలు

విశాలాంధ్ర - పార్వతీపురం : మంగళగిరి పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు బదిలీపై వెళుతున్న రిజర్వ్ డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ బలివాడ నాగేశ్వరరావుకు బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు పోలీస్ సూపరింటెండెంట్ డాక్టర్ ఓ. దిలీప్ కిరణ్, అధికారులు సిబ్బంది దుస్సాలువ కప్పి పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా అదనపు పోలీస్ సూపరింటెండెంట్ డాక్టర్ దిలీప్ కిరణ్ మాట్లాడుతూ నాగేశ్వరరావు సేవలను కొనియాడారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల పెరేడ్ నిర్వహణ తదితర అంశాలలో క్రియాశీలకంగా వ్యవహరించారన్నారు. డిఎస్పీ నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలో పని చేసిన కాలం సంతృప్తి నిచ్చిందన్నారు. విధులు నిర్వహణలో పోలీస్ సూపరింటెండెంట్, అదనపు పోలీస్ సూపరింటెండెంట్ ఇతర అధికారుల సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సెల్ డిఎస్పీ మురళీధర్, పాలకొండ డిఎస్పీ జివి కృష్ణారావు, ఇన్స్పెక్టర్లు ఆర్విఎస్ కుమార్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

జెకెసికి 50 వినతులు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : జియ్యమ్మవలస మండలంలో బుధవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో 50 అర్జీలు అందాయి. మండల పరిషత్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. అర్జిదారుల నుండి పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, ఆర్డీవో కె. హేమలత వినతులను స్వీకరించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 50 వినతులు అందాయి. భూ సమస్యలు పరిష్కరించాలని, సామాజిక పింఛన్లు పునరుద్ధరించాలని, ఇళ్ల స్థలాలు మంజూరు, కట్టిన ఇళ్లకు బిల్లులు చెల్లింపులకు అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి ప్రజల నుంచి వచ్చిన వినతులను క్షేత్ర స్థాయిలో సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్రరావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎండి నాయక్, పాలకొండ మున్సిపల్ కమిషనర్ ఎస్. సర్వేశ్వరరావు, జిల్లా రిజిస్ట్రార్ ఎం.ఎస్.కె పూర్ణచంద్రరావు, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షలో 211 పరీక్షలు

విశాలాంధ్ర - వంగర : ఆరోగ్యసురక్ష కార్య క్రమంలో భాగంగా అరసాడలో జిల్లా పరిషత్‌ఉన్నతపాఠశాలలో డాక్టర్ 211 వైద్యపరీక్షలు చేసినట్లు వైద్యాధి కారి దయాన తెలిపారు. నలుగురు డాక్టర్లు సిబ్బంది 211 మందిని పరీక్షించారు.ఇందులో బీపీ 56,సుగర్ 40, హెచ్ బీ 40,క్యాట్ రాక్టు 99 మందికి పరీక్షలు నిర్వహించారు. కంటి ఆపరేషన్ 14 మందిని ఎంపిక చేసినట్లు ఆమె వివరించారు.జనరల్ ల్లో నలుగురిని ఆపరేషన్ కు ఎంపిక చేశామన్నారు.పరీక్షల్లో అవసరమైన వారికి మందులు సరఫరా చేసినట్లు డాక్టర్ దయానా, ఎ హెచ్ వో చొక్కాపు రామారావు తెలిపారు.అంతేకాకుండా మండలంలో వైద్య సిబ్బందిఇంటింటికి వెళ్లి వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. వైద్య బృందాలు కలిసి ఏడు రకాల వైద్య పరీక్షలను నిర్వహించనున్నట్లువారు చెప్పారు. పరీక్షలు అనంతరంగ్రామాలలోనే సురక్ష క్యాంపు లను నిర్వహించి వారికి కావలసిన వైద్య సహాయాన్ని అందించనున్నారు.ఆరోగ్య సురక్షతో మరింత మెరుగైన వైద్యం అందించడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టుగా చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లుదయానా,రాజేంద్ర, స్కిన్ స్పెషలిస్ట్,ఈశ్వరరావు,సీ హెచ్ వో చొక్కా పురామా రావు, హెల్త్ సిబ్బంది తదితులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్‌కు వినతి

విశాలాంధ్ర - బెలగాం : జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు, కలెక్టర్ నిశాంత్ కుమార్ ను బుధవారం ఆయన ఛాంబర్ లో కలసి వినతిపత్రం అందజేశారు. పార్వతీపురం మన్యం జిల్లాలో పనిచేస్తున్న, వర్కింగ్ జర్నలిస్టులకు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలని, ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించాలని జర్నలిస్టులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.జయంత్, నవీన్, సాలాపు అనంతరావు, తెంటు శ్రీనివాసరావు, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.